అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 15 ఏప్రిల్ 2023 పేజీలు : 04

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్**




అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు ఇతర నాయకులు , కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

జిల్లాలో డా.బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జడ్పి కార్యాలయం వద్ద నున్న బిఆర్.అంబేద్కర్ కూడలి వద్దకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల సమక్షంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, స్త్రీ శివు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమిలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర విద్యాసలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఆహుడా చైర్‌పర్సన్ మహాలక్ష్మి శ్రీనివాస్, రజక కార్పోరేషన్ చైర్‌పర్సన్ మీసాల రంగన్న, ఆర్టిసి రీజనల్ చైర్‌పర్సన్ మంజుళ, నాటక అకాడమీ చైర్‌పర్సన్ హరిత, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, ఉర్దూ అకాడమీ చైర్‌పర్సన్ నదీమ్, వక్ఫ్‌బోర్డు చైర్‌పర్సన్ రిజ్వాన్, సాంఘీక సంక్షేమ శాఖ డిడి విశ్వమోహన్‌రెడ్డి, జిల్లా బిసి సాధికార, సంక్షేమ అధికారి ఖుష్బూ కొఠారి, బిసి కార్పోరేషన్ ఈడీ నాగముని, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అన్నాదొర, ఆర్డిఓ మధుసూదన్, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన విజయవంతం చేద్దాం

**- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నార్పల పర్యటనను విజయవంతం చేసే దిశగా అధికారులంతా సమన్వయంతో పని చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ నుంచి ముఖ్యమంత్రి పర్యటించనున్న నార్పలకు వెళ్లి అధికారులు జిల్లా నేతలతో కలిసి సీఎం పర్యటన ప్రాంతాలు సమావేశ స్థలాన్ని పరిశీలించారు. తిరిగి నగరంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌కి చేరుకుని జిల్లా అధికారులతో సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్ ముఖ్యమంత్రి పర్యటనల రాష్ట్రకోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలసీల రఘురామ్, జిల్లా కలెక్టర్ గౌతమి, ఎస్పి శ్రీనివాసురావుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని నార్పలకు ఈ నెల 17న జగనన్న వసతి దీవెన కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులంతా సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా సమావేశానికి హాజరయ్యే ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని విద్యార్థుల రాకపోకలకు సరిపడా వాహన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని హెలీ ప్యాడ్ బహిరంగ ప్రాంతాలలో ఎలాంటి అవాంతరాలు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు చేపట్టిన చర్యల గురించి మంత్రికి వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిలు గోరంట్ల మాధవ్, తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు మంగమ్మ, శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకం

**- జిల్లా వైకాపా కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు**

**- నివాళులు అర్పించిన ప్రజా ప్రతినిధులు నాయకులు**



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎంపి, నేతలు

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జిల్లా వైకాపా కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైసీపీ ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మాల్యవంతం మంజుళలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దు అకాడమీ, రజక కార్పోరేషన్, యాదవ కార్పోరేషన్ చైర్మన్‌లు నదీమ్ అహ్మద్, మీసాల రంగన్న, హరీష్ యాదవ్, అనుబంధ సంఘాల రీజనల్ అధ్యక్షులు బిసి రమేష్‌గౌడ్, రిలాక్స్ నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, సైపుల్లా బేగ్, శ్రీదేవి, నగరాధ్యక్షురాలు కృష్ణవేణి, వైసీపీ నేతలు పెన్నోబిలేసు, గౌస్‌బేగ్‌తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనకు సత్యసాయి విమానాశ్రయం సిద్ధం

**-ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి**

**పుట్టపర్తి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ నెల 17వ తేదిన ఉమ్మడి అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలియ జేశాయి. శ్రీసత్యసాయిజిల్లా కేంద్రంలోని విమానాశ్రయంలో ప్రత్యేక విమానం ద్వారా ఇక్కడ దిగుతారని, ఇక్కడి నుండి ఏర్పాటుచేసిన ప్రత్యేక హెలీకాప్టర్‌లో అదే రోజు నార్పల చేరుకుంటారన్నారు. అక్కడ కార్యక్రమం ముగించుకొని తిరిగి విమానాశ్రయం చేరుకొని అక్కడి నుండి బయలుదేరి వెళతారన్నారు. ఈ పర్యటనసందర్భంగా శుక్రవారం నాడు కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్‌పి మాధవరెడ్డిలు, జిల్లా అధికారులు సత్యసాయి విమానాశ్రయాన్ని పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, విమాన, హెలీకాప్టర్ రాకపోకలు గురించి సమీక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్,ఎస్‌పిలు ఆదేశించారు.



సత్యసాయి విమానాశ్రయంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పిలు

# అంబేద్కర్ అంటే ఒక నమ్మకం.. ఒక ధైర్యం

**- మాజీ మంత్రి సాకే శైలజానాథ్**

**శింగనమల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

డా.బిఆర్.అంబేద్కర్ అంటే ఒక నమ్మకం.. ఒక ధైర్యం అని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. శుక్రవారం డా.బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహానకి ఆయన కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ జనస ంద్రోహంతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డా.బిఆర్.అంబేద్కర్ సాధించిన రాజకీయ ప్రజాస్వా మ్యాన్ని సామాజిక ప్రజా స్వామ్యంగా మార్చాల్సిన అవసరం ఉంది. సామాజిక ప్రజా స్వామ్యం లేనిదే, రాజకీయ ప్రజాస్వామ్యం మనుగడ సాగించ జాలదన్నారు. మహిళా హక్కులనుచట్టబద్దత చేయడానికి ఆయన ఎనలేని కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు అనంతపురం జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి పూల ప్రసాద్, ఓబిసి చైర్మన్ రామ్‌చరణ్ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్రెడ్డి భాస్కర్‌రెడ్డి, వనమాల నాగరాజు, విష్ణునారాయణ, బండి రామాంజినేయులు, పుట్లూరు నారాయణ స్వామి, గార్లదిన్నె ఓబిరెడ్డి, బికెఎస్ సురేష్, నార్పల రామాంజి, పుట్లూరు ఓబిరెడ్డి, అంజి, నాగభూషణ నాయుడు, బాలు, కడియాల ఫకృద్దీన్, పరమేశ్వర్‌రెడ్డి, బండారు మారుతి, గంగరాజు, వెంకటకృష్ణరెడ్డి, రామకృష్ణ, నరసింహులు, ఓబులేసు, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు ఘన నివాళులు




అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే, అంబేద్కర్ విగ్రహంకు నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సబ్ కలెక్టర్ కార్తిక్

**పెనుకొండ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాల నాయకులు నివాళులు అర్పించారు.

**ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు :** బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పెనుకొండలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత రాజా ంయగ నిర్మాత బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అన్నారు. మహనీయుడు బాటలో మన జగనన్న పేదరిక నిర్మూలన, సామాజిక న్యా యం సాధికారిత పాటిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ పట్టణ, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ..** సబ్‌కలెక్టర్‌కార్యాలయంలో కలెక్టర్ కార్తిక్ డా.బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో..** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివా ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సవితమ్మ కార్యాలయంలో..** .తెలుగు దేశం పార్టీ మహిళా నేత సవితమ్మ కార్యాలయంలో మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప సవిత ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహ్యానికి పూలమాలలు వేసి జై భీమ్ అంటూ నినాదాలు చేశారు.

**బిజెపి నాయకుల ఆధ్వర్యంలో..** బిజెపి నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ మోర్చ జాతి అధ్యక్షులు లాల్‌సింగ్ ఆర్య ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ పిలుపు మేరకు బిజెపి వారోత్సవాలలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు ఎనుముల రామకృష్ణ, ఫైనాన్స్ కమిటీ జిల్లా కన్వీనర్ అంగడి రామాంజినేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమంతు యాదవ్, దళిత నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

**- పట్టుదల క్రమశిక్షణే ఉన్నత స్థాయికిచేరుస్తాయి - కలెక్టర్ అరుణ్‌బాబు**




అంబేద్కర్ జయంతి కేక్‌ను కట్ చేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు , సమావేశంలో మాట్లాడుతున్నజిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు



అంబేద్కర్ జవిచరిత్రనుక్లుప్తంగా వివరించిన విద్యార్థినిని అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రపంచ మేధావులలో అంబేద్కర్ అగ్రగణ్యుడని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పుట్టపర్తిలోనికలెక్టరేట్‌లో స్పందన హాలు నందు కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటా రమణారెడ్డి, డిఆర్ఓ కొం దయ్య, సోషల్‌వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, తదితరులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏ వ్యక్తికైనా పట్టుదల క్రమశిక్షణ ఉంటే ఆ వ్యక్తి ఉన్నత స్థాయికిచేరుకునే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. మారుమూల ప్రాంతంలో జన్మించి చిన్న వయస్సులోనే తల్లిని కోల్పోయి పాఠశాలల్లో వివక్షను ఎదుర్కొని ఎనాడు వాటిని లెక్కచేయగా ప్రపంచంగర్వించదగ్గ మేధావిగా బాబాసాహెబ్ అంబేద్కర్ నిలిచారన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఆయన మనోధైర్యం కోల్పోలేదని, ఆయన ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో నడవాలన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా మధ్యలో చదువు ఆగిపోగా, కొందరు చేసిన ఆర్థిక సహాయంతో ఇతర దేశాలకు వెళ్ళి బాగా చదుకొని మళ్ళీ భారత దేశానికి వచ్చిన అంబేద్కర్ దేశానికి అత్యున్నత సేవలు అందించారన్నారు. తరువాతి కాలంలో వివిధపదువులు అలంకరించిన అంబేద్కర్ ఆ పదవులకే వన్నెతెచ్చారని కొని యాడారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం కూడా విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తోందని, విద్యార్థులకు విద్యాదీవెన, వసతిదీవెన, విదేశీవిద్య, తదితర కార్యక్రమాలను అమలుచేస్తోందని, ఆయా పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్రను క్లుప్తంగా వివరించిన 7వ తరగతి విద్యార్థిని భావనను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ భాగ్యరేఖ, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, వైస్ ఛైర్మన్ తిప్పన్న, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, పుట్టపర్తిరూరల్ ఎంపిటిసి రమణారెడ్డి, బేకరీ గంగాధర్, పి.నరసింహులు, రవినాయక్, నరసింహులు, శంకర్‌ర కమిటీ సభ్యులు శ్రీనివాసులు, గంగులయ్య, వీరనారాయణ, వెంకటేశు, పరమేశు,రామాంజినేయులు, వెంకటరాముడు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయం....బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి లక్ష్యం -ఆర్‌జెడి



ఆర్‌జెడి ప్రతాప్ రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయి జిల్లా , ఏప్రిల్ 14, ప్రబాతవార్త**

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా రాజ్యాంగాన్ని రచించి ఆదర్శప్రాయుడిగా నిలిచిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి పాటుపడుతున్నారని ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్, ఆర్‌జెడి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీసత్యసాయి జిఆల్ల కేంద్రంలో నిర్వహించిన అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అత్యుత్తమ అవకాశాలు, సమాజంలో అన్నిరకాల ఆదరణ గౌరవం మిగతా 2 లో




అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న సవిత, నిమ్మల కిష్టప్ప , నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

# కుల మత సామరస్యానికి ప్రతీక రంజాన్
## - దళవాయి కుటుంబ నేతృత్వంలో ఇఫ్తారు విందు

అనంతపురం టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అల్లా చూపిన పవిత్ర మార్గంలో పయనించిన ఆకలి లేని ప్రపంచాన్ని స్థాపించాలన్నదే రంజాన్ మాసంలో పాటించే కఠోర ఉపవాస దీక్షలకు పరమాత్వం అని సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం వర్కింగ్‌ప్రెసి డెంట్ వడ్డే దళవాయి వెంకటనారాయణ, గౌరవాధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్నలు పేర్కొన్నారు. దళవాయి కుటుంబ నేతృత్వంలో వెంకటరమణ స్వామి బోర్బ ఒడి అశోషియేషన్ అధ్యక్షులు వడ్డే దళవాయి పెద్ద మారప్ప ఆధ్వర్య్ ంలో పుట్టపర్తిలోని గోకులంలో గల మక్కా మసీదులో పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని శుక్రవారం ఇఫ్తారు విందు (బిర్యానీ పాకెట్లు) ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యసాయి జిల్లా వడ్డెర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు జరిపిటి కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో దాతృత్వానికి ప్రతీకగా నిలిచి, అహర్నిశలు, వడ్డెర్ల సంక్షేమం కోసం పాటుపడుతున్నామన్నారు. రంజాన్ పండుగ కుల మతాలకు అతీతంగా ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇఫ్తారు విందు ప్రజల మధ్య సోదరభా వా న్ని పెంపొం దింప చేస్తుంద న్నా రు. వడ్డెర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గతంలో ఎన్నో అనేక సేవా కార్యక్రమాలు పుట్ట పర్తి నియోజ కవర్గంలో చేపట్టా మన్నారు. వృద్ధాశ్రమాలకు నిత్య వసర సరుకులు, దుస్తులు అందజేశామని, ఆపదలో ఉన్న వడ్డెర్లకు తమవంతు ఆర్థిక సాయం అందించామన్నారు. కార్యక్రమంలో సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షుడు దండగల మారెప్ప, కిష్ట, వెంకటరాముడు, లక్ష్మయ్య, ప్రసాద్, రాము, తదితర వడ్డెర నాయకులు పాల్గొన్నారు.


మక్కా మసీదులో బిర్యానీ పాకెట్లు అందజేస్తున్న వడ్డెర నేతలు

# నెహ్రూ యువ కేంద్రం, జనసేవ సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, జనసేవ సొసైటీ తాడిపత్రతి సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మెగా బ్లడ్‌క్యాంపు విజయవం తంగా నిర్వహించారు. తాడిపత్రి పట్టణంలోని ఎ న్టీఆర్ సిర్కల్‌లో నెహ్రూ యువ కేంద్రం, జనసేన సొసైటీ ఆధ్వర్యంలో నూట రెండు మంది యువతీ యువ కులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ గవిమఠం పీఠాధిపతి చెన్న బసవరాజేంద్ర స్వామి, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సంకర రమేష్, పతంజలి యోగ జిల్లా అధ్యక్షులు మహేష్ బాబు, యువ మిత్ర యూత్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపకులు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


: రక్తదాన శిబిరం అనంతరం సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

# అంబేద్కర్ ఆశయ సిద్ధికి కృషి చేద్దాం
## - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి



అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అంబేద్కర్ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం భీమ్‌రావు రాంజీ అం బేద్కర్ 132వ జయంతి సంద ర్భంగా నగరంలోని జడ్పి కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పార్టీ శ్రేణులు, కుల సంఘాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మారు తికుమార్‌గౌడ్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ, జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, టిడిపి వాణిజ్య విభాగం కార్యదర్శి కూచి హరి, డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం లక్ష్మీప్రసాద్, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి సంఘ తేజశ్విని, శివబాల, కృష్ణవేణి, వసుంధర, బంగి నాగగో పాల్‌గౌడ్, సిరివాటి వన్నూరు, వెంకటేష్, చెరుకుతోట పవన, చిర్రోల్ల రామాంజి, మైనార్టీ నేత ముక్తియార్, జెయం బాషా, రాష్ట్ర కార్యవర్గ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ కార్పోరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హాస్టల్ పిల్లతో కలిసి అంబేద్కర్ జయంతి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారతరత్న, బాబాసాహెబ్ డా. బిఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అనంతపురం నగరంలోని ఎస్సీ హాస్టల్‌లో 120 మంది విద్యార్థుల మధ్యలో 12 కెజిల కేక్ కట్ చేసి కేక్‌ను పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు పెన్నులను బహుకరించారు. అనంతరం నగరంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్‌నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్ప గారి గంగాధర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరావు, దేవర పుల్లన్న, నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, ఎంఈఎఫ్ నేతలు ఆర్.శ్రీని వాసులు, వై.రామన్న, ఎం.అశోక్ తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రపంచం గర్వించ దగ్గ మేధావి డాక్టర్ బిఆర్.అంబేద్కర్

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బిఆర్.అంబద్కర్ ప్రపంచ గర్వించదగ్గ మేధావి అని బిసి సంక్షేమ సంఘం అనంతపురం, సత్య సాయి జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్ బాబు అన్నారు. బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జడ్పి ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి నాయకులు చంద్రాచర్ల వాల్మీకి హరి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జడ్పి ఆవరణంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న భాస్కర్‌బాబు, బిసి సంఘాల జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసి రమేష్ గౌడ్ సూచనల మేరకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో చిన్న వయ స్సులోనే వివక్ష ఎదుర్కొని, ఏనాడూ వాటిని లెక్క చేయకుండా చాలా కష్టప డి చదువుకుని ప్రపంచం గర్వించ దగ్గ వ్యక్తి అయ్యారనాన్రు. ఈ కార్యక్రమంలో శోభన్, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం నిర్వహిస్తున్న దృశ్యం

# అంబేద్కర్ జయంతి 132 జయంతి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారతరత్న డా.బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కటిక జయరాం, ప్రధాన కార్యదర్శి సి.పాల్, శాంతిముని, లక్ష్మీనారా యణ ఆధ్వర్యంలో గ్రంథాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహ్యానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమానికి మ ఉఖ్య అతిథులుగా అడిషనల్ ఎస్పీ హనుమంతు, జిల్లా గ్రంథాలయ సెక్రెటరీ పి.రామ, ఏడిసిసి బ్యాంకు జనరల్ మేనేజర్ సురేఖరాణి, డాక్టర్ శంకర్, రెడ్‌క్రాస్ సొసైటీ జనరల్ ఆసుపత్రి ఏడి జ్ఞాన సుందరం హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.


రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

# ఆదర్శ మూర్తి బాబా సాహెబ్ అంబేద్కర్
## - నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

నేటి యువత డా.బిఆర్.అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ముం దుకు సాగాలని జనసేన నాయకులు నగర అధ్యక్షులు పొదిలి బాబురావు పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా జనసేన నాయకులతో కలిసి అం బేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఏ కులానికో.. వర్గానికో చెందిన వాడు కాదని భారతదేశం అంతా ఒక్కటే అని భావించే వ్యక్తి అన్నారు. అసమానతలను తొలగించడానికి భారతదేశం ఒక్కటే అని చాటి చెప్పడానికి రాజ్యాంగాన్ని నిరి ్మంచి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు,జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, నగర ఉపాధ్యక్షులు జక్కి రెడ్డి, ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి చొప్పా చంద్రశేఖర్, సిద్ధు, జిల్లా సంయుక్త కార్యదర్శులు జయమ్మ, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, తదిత రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్కేయూలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు


అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఉపకులపతి తదితరులు



మాట్లాడుతున్న ఉపకులపతి రామకృష్ణారెడ్డి

ఎస్కేయూ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉపకుల పతి రామ కృష్ణారెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనం తరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ మేధావుల్లో మహోన్నతుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, న్యాయ సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక రంగాల్లో అపార జ్ఞాన శీల అని కొనియాడారు. ఈ క్యాక్రమంలో యూనివర్సిటీ రెక్టార్ మల్లికార్జునరెడ్డి, రిజిస్ట్రార్ లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, కన్వీనర్ సిహెచ్ కృష్ణుడు, వర్సిటీ ప్రొఫెసర్లు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ సురేష్ ఔదార్యం

పామిడి ఏప్రిల్ 14 ప్రభాతవార్త

పెద్దవడుగూరు పోలీస్‌స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సురేష్ తనకు దొరికిన పర్సు అందులోని నగ దును శుక్రవారం పామిడి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. కల్లూరులో నివాస ముంటున్న కానిస్టేబుల్ సురేష్ విధినిర్వాహణ కు పెద్దవడుగూరు వెళ్తున్న క్ర మంలో పామిడి సమీపంలో కింద పడున్న పర్సును తీసుకుని పరిశీలించగా అందులో నగదు, ఏటిఎం, పాన్, ఆధార్ కార్డులు ఉన్నట్లు గుర్తించి ఆధార్ కార్డు ఆధారంగా హనుమాన్ థియే టర్ రోడ్డుకు చెందిన షేక్షావలిది అని తెలుసుకుని పోలీసులకు సమాచారాన్ని అందజేశారు. దీంతో పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న షేక్షావలికి సిఐ కిరణ్‌కు మా ర్‌రెడ్డి సమక్షంలో కానిస్టేబుల్ సురేష్ పర్సు అందులోని నగదు ఏటిఎం, పాన్, ఆధార్ కార్డులను అందజేశారు. పడిపోయి లభించదనుకున్న పర్సును తనకు దొరికిందని తిరిగి ఇచ్చిన కానిస్టేబుల్ సురేష్‌కు బాదితుడు షేక్షావళి కృతజ్ఞతలు తెలియజేయగా సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, పోలీసు సిబ్బంది అభినందించారు.


సిఐ సమక్షంలో బాదితుడికి పర్సును అందజేస్తున్న కానిస్టేబుల్ సురేష్.

# జిల్లా స్థాయి యువ ఉత్సవం పోస్టర్ విడుదల చేస్తున్న ఎం.పి.తలారి రంగయ్య

అనంతపురం న్యూటౌన్, ఏ ప్రిల్ 14 ప్రభాతవార్త

నెహ్రూ యువ కేంద్ర, అనంతపురం, జాతీయ యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ, భారత ప్రభుత్వం వారు ఈ నెల 27న జెఎన్‌టియు అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించ బోతున్న జిల్లాస్థాయి యువ ఉత్సవం పోస్టర్లను ఎంపి తలారి రంగయ్య విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, ఐక్య రాజ్య సమతి అవార్డు గ్రహీత బిసాటి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత జీవన్‌కుమార్, యోగ గురువు మహేష్ బాబు, ఎన్‌యస్‌యస్ అవార్డు గ్రహీత జయమారుతి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపి తలారి రంగయ్య తదితరులు

# రాయలసీమ బలిజ మహాసంఘం ఆధ్వర్యంలో ఉచిత వివాహ పరిచయ వేదిక

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

రాయలసీమ బలిజ మహాసంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీనివాసనగర్‌లో వున్న బాలాజీ ప్రార్థనామందిరంలో ఈ నెల 30న బలిజ కులస్తులకు ఉచిత వివాహపరిచయ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం అధ్యక్షులు పాముర్రాయ్ వెంకటేష్, పరిచయ వేదిక సమన్వయకర్త జివి రమణలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిచయ వేదికలో పాల్గొనే వధువు, వరుడు తమ పేర్లను బయోడేటాతో సహా ముందుగా సంఘం కార్యాల యంలో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సంఘం కార్యాలయంలో గాని 9110538241కు సంప్రదించాలని వారు కోరారు.

# గుమ్మేపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

శింగనమల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయంలో డా.బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ సర్పంచు దేగల లలితమ్మ, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అనంతపురం అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, దేగల లక్ష్మయ్య, తోట రామ్మూర్తి, ఓబయ్య, అమర్‌నాథ్‌రెడ్డి, దేగల హరీష్, కృష్ణమూర్తి, బ్యాళ్ల తరుణ్, ఆర్.విజయభాస్కర్, ఓబులపతి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# భారత సమాజాన్ని నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
## ఎమ్మెల్యేగా ఉండాను అంటే అంబేద్కర్ పెట్టిన బిక్ష..ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 14 ప్రభాతవార్త

భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న మహాశక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఆయన భావాలకు మరణం లేదని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగ బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యలయం వద్ద ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ, శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,మాజి మంత్రి శంకర్ నారాయణ,పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించి కేక్ కట్‌చేశారు. అనంతరం కొర్రపాడు వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల నూతన భవాన్ని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రారంబించారు.అనంతరం వారు మాట్లడుతు రాజ్యాంగానికి ప్రతి రూపం డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ అణగారిన వర్గాలకు ఆశాదీపం ఆయన భావాలకు మరణంలేదు. 100 ఏళ్ళకు పైగా భారత సమాజాన్ని నిరంతరం నడిపిస్తున్న ఆ మహానుభా వుడికి, ఆ మహాశక్తికి జయంతి సందర్బంగా ఘనంగా నివాళులు అన్నారు. ఆయన న్యాయవాదిక ఆర్థికవేత్తగా రాజకీయవేతగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికి నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు.

అంటరానితనాన్ని,వ్యతిరేకిస్తూ దళి తులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోదుడు అంబేద్కర్,దేశంలోని అన్నిమతాలు తెగలు,దళితులు,గిరిజనులు వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమన్యాయం జరిగేలా వారి హక్కు లకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వత్తాక సార్వభౌమా ధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా రాజ్యాంగాన్ని రూపొందించారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించండి..విధుల్లో నిర్లక్ష్యంగా వ్యహరిస్తే చర్యలు తప్పవు
## గ్రామ సభలో సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,కార్యదర్శి నరసింహారెడ్డి.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

ప్రజలకు ప్రభుత్వానికివారధులు మీరేనిత్యం ప్రజలకుఅందుబాటులో ఉండిసేవలుఅందించండివిధుల్లో నిర్లక్ష్యంగావ్యహరిస్తే చర్యలుతప్పవు,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకపోయి వాటీని ప్రజలందరికి అందించడమే గ్రామ వాలంటర్లీ కర్తవ్యమని గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,పంచాయితీ కార్యదర్శి నరసింహరెడ్డి గ్రామ సభలో వాలంటర్లీకు సూచించారు. అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో శుక్రవారం సర్పంచ్ అధ్యక్షతన అధికారులు గ్రామ సభలు నిర్వహించారు.ముందుగా బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపట్టానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, కార్యదర్శి నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయితీనీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి,ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సహకారంతో అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసి వాటిని ప్రజలందరికి అందించడమే వాలంటర్లీ ,సచివాలయ ఉద్యోగుల ముఖ్య కర్తవ్య మన్నారు. వాలంటర్లీ అందరు వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్ళి ప్రజల సమస్యలను తెలుసుకుని వారి సమస్యలను సచివాలయ సిబ్బందికి, మండల అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.ఈ వ్యవ స్థ దేశంలో ఎక్కడ లేదని వీటి ద్వార ప్రజల సమస్యలు 90 శాతం ఎప్పటికి అప్పుడు పరిష్కరం కావడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలకు ప్రభుత్వానికివారధులు మీరే నిత్యం ప్రజలకుఅం దుబాటు లోఉండిసేవలుఅందించాలని విధుల్లో నిర్లక్ష్యంగావ్యహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి బాలాజీ,ఎంపిటిసి మహ బూబ్ బీ షాధిక్ వలి, వైకాపా నాయకులు,వార్డు సభ్యులు,సచివాలయ సిబ్బంది, వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.



సచివాలయంలో గ్రామ సభ నిర్వహిస్తున్న సర్పంచ్ ,కార్యదర్శి


అంబేద్కర్ చిత్రపటానికి నివాలర్పిస్తున్న దృశ్యం

# పంచాయితీలను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నాము
## - రూరల్ గ్రామాల సర్పంచులు,కార్యదర్శులు

అనంతపురం రూరల్,ఏప్రిల్14ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలోని గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపి స్తున్నమని రూరల్ మండలంలోని సర్పంచ్‌లు కార్యదర్శులుపేర్కొన్నారు. శుక్రవారం అనంత రూరల్‌మండలంలోనిసర్పంచులు సావిత్రిశ్రీని వాసులు, భాస్కర్‌రెడ్డి,త్రీలోక్‌నాథ్, గురుప్రసాద్,ప్రశాంత్‌కుమార్,మల్లెల పుష్పావతి లింగమయ్య,బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి,లింగేశ్వరి, ఆమర్‌నాథ్‌రెడ్డి, శీలక శారదఆదినారాయణరెడ్డి,ఆంజినేయులుయాదవ్,మూలిలక్ష్మీకళలోక్‌నాథ్‌రెడ్డి,శివశంకర్,తేజశ్వణీ,క్రిష్టయ్య,గంగాధర్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డి,సుబ్బిరెడ్డిలు అధ్యక్షతన పంచాయితీ కార్యదర్శులు అశోక్‌బాబు,ముత్యాలురెడ్డి, రామకృష్ణ,మహేశ్వరరెడ్డి,ప్రేమ్‌కుమార్,రామదేవి,నరసింహారెడ్డి,సర్దార్‌వలి,మల్లికార్జునరెడ్డి,గ్రామ పంచాయితీలోని సచివాలయంలో గ్రామ సభ నిర్వహించారు.ముందుగా బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపట్టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహిత పాలన అందిం చడానికి ప్రభుత్వంతో పాటు మన అందరం సమిష్టిగా పని చేసి ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఉండాలని వారు గ్రామ వలంటీర్లకు, సచివాలయ సిబ్బందికి సూచించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని ప్రజలందరికి సంక్షేమ పథకాలను అందించాలని కృతనిశ్చయంతో ఉన్నారన్నారని కావున ప్రభుత్వ పథకాలను ఎప్పటికి అప్పుడు ప్రజలందరికి తెలుపుతూ వాటీని ప్రజలందరికి అందించే భాధ్యత గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది అయిన మీపై ఉందన్నారు. కావున ప్రతి వలంటీర్ సేవా భావంతో పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరా వలన్నారు.అదే విధంగా విధుల్లో ఎవరైన నిర్లక్ష్యంగా వ్యహరిస్తే అటువంటి వారిపైన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది,వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.


అక్కంపల్లిలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

# అంబేద్కర్ బాటలో నడుద్దాం : ఎంపిడిఓ నిర్మలాకుమారి
## - ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

శింగనమల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అంబేద్కర్ బాటలో నడుద్దామని ఎంపిడిఓ నిర్మలాకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం డా.బిఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎంపిడిఓ నిర్మలాకుమారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతదేశంలో అతిపెద్ద పండుగ అంబేద్కర్ జయంతి అని, ప్రపంచం గర్వించ దగ్గ మేధావి స్పూర్తిప్రదాత భారత రాజా ్యంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేశారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో రాచేపల్లి పాండురంగ, భానుప్రకాష్, ఇరువెందుల లక్ష్మన్న, హరి, మంజు, సిపిఐ, రైతు సంఘం నాయకులు చెన్నప్ప యాదవ్, మండల కార్యదర్శి రామాంజినేయులు, సహాయ కార్యదర్శి మధుయాదవ్, నేసే మధు, ఎమ్మార్పిఎస్ నాయకులు ఓబులేసు, నారాయణ స్వామి, సాయిఓబులేసు, నగేష్, డా.రమణనాయక్, ఆయన కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

# డాక్టర్ బి,ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తాం
## ఏపి ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు యు.రమణ,నేతలు.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 14ప్రభాతవార్త:

భాతర రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు శక్తివంతచన లేకుండా కృషి చేస్తామని ఏపి ఎంఆర్‌పిఎస్ రాయ లసీమ జిల్లా అధ్యక్షులు యు.రమణ ,నేతలు పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఏపి ఎంఆర్‌పిఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు యు.రమణ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం అంబేద్కర్ విహ్రానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించి వేడుకలను వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాతర రాజ్యాంగ నిర్మాతడాక్టర్ బిఆర్అంబేద్కర్ ఆశయసాధనకు శక్తివంతచనలేకుండాకృషిచేస్తామన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశంలోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మండలంలో కమిటీ హాల్,ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అంబేద్కర్ రాచిన రాజ్యాం గంను అమలు చేయాలన్నారు.మహిళాలపై అత్యాచారాలను అరికట్టాలన్నారు. అదే విధంగా ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ నిధులు ఇరత వాటికి మళ్ళీకుండా ఎస్సీ ,ఎస్టీల అభివృద్ధికే ఉపయోగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎంఆర్‌పిఎస్,బిసి నాయకులు గోవర్ధన్ యాదవ్, లోకేష్, నాగరాజు,కుంటన్న,మల్లికార్జున,ఎర్రిస్వామి,భాష,సోము,శ్రీనివాసులు,సూరి,రావాంజి,వినయ్,రామకృష్ణ,వెంకటేష్,సంజీవులు,రషీద్‌తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేచి నివాలర్పిస్తున్న దృశ్యం.

# నరేంద్ర మోదీని గద్దె దింపండి..దేశాన్ని కాపాడండి

రాప్తాడు, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

నరేంద్ర మోదీని గద్దె దింపండి.. దేశాన్ని కాపాడండని ఈ నెల 14 నుం చి 30 వ తేది వరకు సిపిఐ, సిపి ఎం ఆధ్వర్యంలో ప్రచార జాత కార్యక్ర మం నిర్వహించడం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ చిరుతల మల్లికార్జున హాజరు కావడం జరిగింది. శుక్రవారం రాప్తాడు నియోజకవర్గం రాప్తాడు మండల కేంద్రంలో బస్టాండ్ కూడలిలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జాత కార్యక్రమాన్ని బస్టాండ్ సర్కిల్ నుంచి రాప్తాడు గ్రామంలో ప్రచార భేరి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి పి.రామకృష్ణ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి.శ్రీకాంత్, రాప్తాడు మండల సహాయ కార్యదర్శి చలపతి రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి కె.వెంకట్‌నారాయణ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి గౌని శారద, సిపిఎం నాయకులు రామాంజినేయులు, పోతులయ్య, సిపిఐ నాయకులు బాషా, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# అంబేద్కర్ జీవితం మనందరికి ఆదర్శం
## - సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

అంబేద్కర్ జీవితం మనందరికీ ఆదర్శమని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నవభారత నిర్మాత, రాజా ్యంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మ నశ్రీరామిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన వెంట ఎంపిపి యోగేశ్వరి, మైనింగ్ డైరెక్టర్ జయ సుధ, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, మార్కెట్ యార్డు డైరెక్టర్ వెం కట నారాయణ, దళిత నాయకుడు బండారు కుళ్లాయప్ప, రామచంద్ర, నిద నవాద రామాంజినేయులు, రాజు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

# వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం
## - ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టిడిపి శ్రేణులు

పామిడి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త

వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యంగా మారిందని తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేష్‌నాయక్, రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, నగరపంచాయతీ మాజీ ఛైర్మెన్ గౌస్‌ఫీర ద్వజమెత్తారు. మండల పరిధిలోని అనుంపల్లి, ఖాధర్‌పేట గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం రూరల్ కన్వీనర్ ముస లిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి హాజరైన టిడిపి శ్రేణులు ఇంటింటికి వెళ్ళి ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ చంద్రబాబునాయుడును ఆధరించాలని అభ్యర్థించారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగనో ్మహన్‌రెడ్డి నిర్లక్ష్యవైఖరి కారణంగా ప్రజలు జీవించే హక్కు లను కోల్పోతున్నారని విమర్శించారు. దనార్జనే ద్యేయంగా వ్యహరిస్తున్న పాలకులు ప్రజాసంక్షేమాన్ని గాలి కొదలటం ద్వార అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చం దంగా తయారైంద న్నారు. రాష్ట్ర ంలో రాక్షస పాలన కొనసాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తెలుగుదేశం పాలనలో ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఎనలేని సేవలందించిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు సైనికుల్లా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో గుత్తి ఆత్మా కమిటీ మాజీ ఛైర్మెన్ ఆనంద్, రూరల్ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పాళ్యం నారాయణస్వామి, సుధర్శన్, కరూరు శివశంకర్, వెంకటేష్, హరి, సోమనాథ్‌రెడ్డి, సుంకన్న, లక్ష్మన్న, వన్నూర్ తదిరులు పాల్గొన్నారు.


మహిళకు వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న టిడిపి శ్రేణులు

**బహిరంగ ప్రకటన**

**ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా కక్షిదారుడు అయిన అక్కిలి రాము S/o ఎ.అశ్వర్థప్పరెడ్డి నివాసం మర్తాడు గ్రామం, గార్లదిన్నె మండలం, అనంతపురం జిల్లా అను వారు తన భూమి సర్వే నెం: 352/1 కి సంబంధించిన విక్రయ దస్తావేజు ఒరిజినల్ డాక్యుమెంట్ నెంబరు 5129/2006 తేది: 10-04-2006 మర్తాడు నుండి గార్లదిన్నె పోవు సమయమున దారిలో పోగొట్టు కున్నాడు. కావున పై విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెంబర్ 5129/2006 ఎవరికైనా దొరికిన యెడల నా కక్షిదారుడికి గాని, నాకు గానీ తెలిపి ఇవ్వగలరు.**

**వి.భరద్వాజ పద్మనాభ తేజ**
వకీలు, అనంతపురము
Mobile No: 9700713342

04ATP14_04ATP14.qxd 14-04-2023 PM 11:42 Page 1



# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం.. : ఎమ్మెల్యే సిద్దారెడ్డి



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

కదిరి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ.. న్యాయ వాదిగా, ఆర్థిక వేత్తగా రాజకీయ వేత్తగా, సామా జిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో నిలిచిపోయిన మహనీయుడు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అన్నారు. దేశంలోని అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనుల, వెనుకబడిన కులాలకు సమన్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు అంబేద్కర్ కృషి చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ మంత్రి వర్గం నుంచి వార్డు మెంబర్ వరకు బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, సమాజంలో ఉన్నత స్థానాన్ని కల్పించినందుకుగాను అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి పేద వారి పక్షాన నిలబడి వారి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజుమున్నీసా సాధిక్, వైస్ చైర్మన్లు రాజశేఖర్‌రెడ్డి, కొమ్ము గంగాదేవి, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, వైస్ ఎంపిపిలు, జడ్పిటిసిలు, వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో..అంబేద్కర్ జయంతి వేడుకలు..** భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అం బేద్కర్ చిత్రప టానికి మున్సి పల్ చైర్‌పర్సన్, కమిషనర్ శ్రీహరిబాబులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయ న చేసిన సేవలను కొని యాడారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**వ్యవసాయ పరిశోధన కేంద్రంలో..** మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి ప్రధాన శాస్త్ర వేత్త సంపత్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధాన శాస్త్రవేత్తతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్భాషలాడిన బిజెపి నేతలను అరెస్ట్ చేయండి

## - నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి 'అంబేద్కర్'కు వినతి - నేడు ఎస్పీ ఫిర్యాదు చేయనున్న ఉద్యోగ, కార్మిక సంఘాలు



-ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్నా ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు

అనంతపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
అధికారుల పట్ల నానా దుర్భాషలాడి భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించడంతో అసభ్య పదజాలంతో దూషించిన బిజెపి నేతలను తక్షణం అరెస్ట్ చేయాలని 'మున్సిపల్' ఉద్యోగ, ఏపిఎన్‌జిఓ, సిపిఎం, సిఐటియు, ఏఐటియుసి, సచివాలయ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి సంఘాల ఆధ్వర్యంలో బ్యానర్లు పట్టుకుని జెడ్పీ కార్యాలయం ఎదుట వరకు ర్యాలీ నిర్వహించి, బిజెపి నేతలను అరెస్ట్ చేయాలని, అధికారులను దూషిం చిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ, రౌడీయిజం చేస్తే సహించం.. అంటూ నినాదాలు చేసుకుంటూ అక్కడ వున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రం అందజేశారు. ప్రజాస్వామ్యబ ద్ధంగా ప్రభుత ్వ ఆదేశాల మేరకే తాము విధులు నిర్వర్తిస్తామని, ప్లాస్టిక్ నిషేధాన్ని కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వమే అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ తరుణంలోనే పలు మార్లు అధికారులు వ్యాపార, వినియోగవర్గాలను హెచ్చరించి, దశల వారీగా వివిధ రూపాల్లో ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తూ కాలుష్య నివారణకు పాటుపడుతుందన్నారు. ఈ క్రమంలోనే వ్యాపార, వినియోగదారులు కొందరు వినియోగదారులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, వీరికి అపరాధ రుసుం విధిస్తున్నామన్నారు. అయితే ఈ నెల 11వ తేదీన అధికారులకు అందిన సమాచారం మేరకు స్థానిక రాజు రోడ్డులోని ఇరువురి మార్వాడి వర్తకుల షాపుల్లో దాదాఉ 3 టన్నుల మేరకు ప్లాస్టిక్‌ను సీజ్ చేసి సంబంధిత కాలుష్య నియంత్రణ శాఖకు అధికారులు అప్పగించారన్నారు. అయితే ఈ సంఘటన పట్ల బిజెపి నేతలు కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో వచ్చి మేయర్ సమక్షంలోనే అధికారుల పట్ల బట్టలు ఊడతీసి కొడతామని, అమ్మకు అబ్బకు పుట్టింటే.. వంటి పదజాలాన్ని ఉపయోగించడంతో పాటు సీజ్ చేసిన ప్లాస్టిక్‌ను తిరిగి తక్షణం తెప్పించాలని బెదిరించడం అమానుషమన్నారు. ఉద్యోగ, కార్మికుల పట్ల ఎవరైనా అమానుషంగా ప్రవర్తిస్తే సహించ బోమని, ఏ రాజకీయ పార్టీలైనా భయపడమని వారు హెచ్చరి ంచారు. ఉద్యమాన్ని దశలవారీగా తీవ్రతరం చేస్తామని, అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని సంఘాల నేతలు పేర్కొన్నారు. అలాగే శనివారం ఉదయం సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్లి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపిఎన్ జిఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, డి.చంద్రమో హన్, ఉపాధ్య క్షులు రవికుమార్, జమీలాబేగం, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్‌కు మార్, కోశాధికారి బషీర్‌అహ్మద్, జాయింట్ సెక్రటరీలు అజయ్, లింగమేష్, నగర అధ్యక్ష, కార్యదర్శులు మనోహర్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, సచివాలయ ఉద్యోగ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, ఉపాధ్యక్షులు శివశంకర్, చిరంజీవి, హనుమంతు, జానీశంకర్, రామాం జినేయులు, సిఐటియు జిల్లా సెక్రటరీ నాగేంద్రకుమార్, నగర కార్యదర్శి వెంకటనారాయణ, సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సం ఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు ఏటిఎం నాగరాజు, కార్యదర్శి ఎర్రిస్వామి, మహిళా కార్యదర్శి లక్ష్మీనరసమ్మ, ఏఐటియుసి మున్సిపల్ అనుబంధ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాజేష్, అధ్యక్షుడు రామకృష్ణ, నగరపాలక సంస్థ ఉద్యోగ సంఘం నాయకులతో పాటు కార్యాలయ కార్యదర్శి సంఘం శ్రీనివాసులు, ఆరోగ్య అధికారి డాక్టర్ గంగాధర్‌రెడ్డి,

# మహోన్నతుడు అంబేద్కర్ - పామిడిలో ఘనంగా అంబేద్కర్ జయంతోత్సవాలు


.కేక్ కట్ చేస్తున్న సిఐ కిరణ్ కుమార్‌రెడ్డి, ఈఓఆర్‌డి శశికళ


సభలో మాట్లాడుతున్న పామిడి వీరాంజనేయులు.

పామిడి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహోన్నతుడు డాక్టర్ అంబేద్కర్ అని ఏడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మెన్ పామిడి వీరాంజనేయులు, టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఈఓఆర్‌డి శశికళ, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ క్రాంతికుమార్ కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం అధికారులు, దళిత, ప్రజాసంఘాలు, పార్టీలు మండలం లోని పలుప్రా ంతాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించి కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ అంబేద ్కర్ రచించిన రాజ్యాంగం ద్వార దేశవ్య వస్థ నడుస్తుందని అన్నారు. ప్రపంచం గర్వించదగ్గ నాయకుల్లో అంబేద్కర్ ఒకరని తెలిపారు. ధనికులు పేదవారు అందరూ సమానమని, కుల, మత, వర్గబేదాలు లేకుండా రాజ్యాంగంలో ఓటుహక్కును పొందు పరచిన అంబే ద్కర్ మహనీయుడన్నారు. జవహర్‌లాల్‌నెహ్రూ హాయంలో న్యాయ శాఖ మంత్రిగా అంబేద్కర్ మహిళా రిజర్వేషన్ బిల్లుకు ప్రవేశపెట్టడం అందుకు సహచర మంత్రులు అనుకూలంగా ముందుకు రాకపోవటంతో తన మంత్రి పదవిని సైతం త్యజిం చటం జరిగింద న్నారు. అణగారిణ కులంలో జన్మించిన అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్య శించి దేశానికి రాజ్యాంగాన్ని అందించారని ఆయనను ఆదర్శం గా తీసుకుని ప్రతిఒక్కరూ అభివృద్ధిని సాధించాలని పిలుపునిచ్చారు.
ఈకా ర్యక్రమంలో వైఎస్ఎంపీపీ కాయల మహేష్, టిడిపి జిల్లా కార్యదర్శి రాజేష్‌నాయక్, నగరపంచాయతీ మాజీ ఛైర్మెన్ గౌస్‌పీర, మాజీ ఎంపీటీసీ సభ్యులు జింకల సంజీవకుమార్, మాజీ కౌన్సి లర్ మహబూబ్‌బాషా, వైసీపీ నాయకులు మానుకింద రామాంజ నేయులు, మునగల రంగనాయకులు, దాసరి కృష్ణ, బోయ రామాంజ నేయులు, బిఎస్పీ నాయకులు వెంకటయ్య, మల్లిఖార్జున, సిపిఎం నాయకులు అణి మిరెడ్డి, సిపిఐ నాయకులు రహీమ్, నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయ కులు సాకే ఓబులేసు, బిసి సంక్షేమసంఘం నాయకులు ఓబులేసు, మెప్మా టిఎంసి చంద్రశేఖర్, విఆర్‌ఓలు వెంకట్రాముడు, రమేష్, దళిత, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఉద్ధరణ జరగకుండా అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్

## - బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ ఆరోపణ



సమావేశంలో ప్రసంగిస్తున్న బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్

బళ్లారి, ఏప్రిల్14, ప్రభాతవార్త ; దళితులు, వెనకబడినవర్గాలను కేవలం ఓటు బ్యాంకులుగా చేసుకుని వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ వర్గాల ప్రజల ఉద్ధరణ చేయకుండా అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడిచారని, ఆయనను అవమానించారని బీజేపీ ఓబీసీ వర్గాల జాతీయ అధ్యక్షుడు, యు.పి. రాజ్య సభ సభ్యుడు, బళ్లారి జిల్లా బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జి లక్ష్మణ్ ఆరోపించారు. నగరంలో బీజేపీ కార్యాలయంలో శుక్రవారంనాడు మాట్లాడిన ఆయన వెనకబడినవర్గాల ప్రజలకు కాంగ్రెస్ మొదటి నుంచి ద్రోహం చేస్తూ వచ్చిందని, శోషితులు, అణగారినవర్గాల ప్రజల్లోకి వెళ్లి ఓటు అడిగే కాంగ్రెస్‌కు ఎటువంటి నైతిక హక్కులేదని, రాజ్యాంగం రచించిన అంబేద్కర్‌కు కాంగ్రెస్ నేతృత్వంలోనే అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వాల్సిందని, కాంగ్రెస్ పాలన వ్యవధిలో అంబేద్కర్‌ను పూర్తిగా అలక్ష్యం చేశారన్నారు. అంబేద్కర్ మృతి చెందినప్పుడు ఆయన పార్థివ దేహాన్ని ఖననం చేసే సమయంలో స్థలం ఇవ్వలేదని, డా.బాబుజగ్జీవన్‌రామ్‌ను కూడా శోషణకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను అణగదొక్కిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అంబేడ్కర్ జన్మించిన మాహూ గ్రామాన్ని స్వాధీనపరుచుకుని అభివృద్ధి చేసింది. అన్ని సముదాయాలను కలుపుకొని పోతున్న మోదీ ఆలోచనశైలి అనిర్వచనీయమని, ప్రపంచ దేశాలన్నీ ప్రధాని నరేంద్రమోదీ పాలన పట్ల ప్రశంసలు కురిపిస్తున్నాయని చెప్పారు. అటల్‌జీ ప్రధానిగా ఉన్నప్పుడు ముస్లీం సముదాయానికి చెందిన డా.అబ్దుల్‌కలాంను భారత రాష్ట్రపతిగా చేశారన్నారు. మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు ఎస్సీవర్గాలకు చెందిన డా.రామ్‌నాథ్‌కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఇప్పుడు గిరిజన సముదా యానికి చెందిన మహిళను అత్యున్నత పీఠమైన రాష్ట్రపతి స్థానం అధిరోహించడం బీజేపీ చేసిన ఘనత అని, మోదీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, వెనకబడ నవర్గాలు, అల్పసంఖ్యాకులు ఎందరో మంత్రి పదవులు అలంకరించారని, వివిధశాఖల్లో ఉన్నత ఉద్యోగాలు కోల్పోయారని, మోదీ చేస్తున్న సమన్యాయానికి ఇది సాక్షి అని తెలిపారు. బళ్లారి నగరంలో విధానసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న గాలి సోమశేఖర్‌రెడ్డి పట్ల ప్రజల్లో విశ్వాసం ఉన్న దని, ఈసారి ఆయన గెలుపు తప్పదని చెప్పారు. ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టిన జితేంద్రరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే నగరంలో 39 వార్డుల్లో ఆరు వార్డుల్లో సంచరించినట్లు, పార్టీ మహిళా విభాగం, యువకుల విభాగం కార్యకర్తలతో మాట్లాడి సభలు నిర్వహించినట్లు చెప్పారు. అన్నిచోట్ల బీజేపీ పట్ల ప్రజల్లో ఉత్తమరీతిలో మొగ్గు చూపుతున్నారని, ప్రజలు బీజేపీ పట్ల పూర్తి విశ్వాసం కలిగి ఉన్నారని, కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలు చరమగీతం పాడుతాయని ఆరోపించారు. ఈ సందర్భంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు జి.మురహరగౌడ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు - మాజీ మంత్రి పరిటాల సునీత


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతంపై రామగిరి తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసం దర్భంగా మాజీ మంత్రి పరిటాలసునీత మాట్లా డు తూ.. ఉమ్మడి అనంతపురంజిల్లాలో 28 రోజుల పాటు నారా లోకేస్ యువగళం పాదయాత్ర విజయ వంతం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు, మహిళలకు, యువతకు, మేధావులకు, తటస్థులకు, కుల సంఘాల వారికి పేరుపేరునా కృతజ్ఞ తలు తెలియజేస్తున్నామన్నారు. అలాగే ఈ పాదయాత్ర విజయవంతంలో కీలక పాత్ర వహించిన యువగళం యూనిట్ (టీమ్)కు, వాలెంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ముఖ్యంగా ఈ 28 రోజుల పాదయాత్రలో లోకేష్ ఈ ఉమ్మడి జిల్లాలోని సమస్యలు, పరిస్థితులను గమనించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం సంతోషకరమని తెలియజేశారు.

### వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ ఎక్కడ..?

#### - అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్లో పాల్గొన్న సునీత, శ్రీరామ్‌లు


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత, శ్రీరామ్‌లు

రామగిరి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
అంబేద్కర్ కలలు కన్న విధంగా బడుగు బలహీన వర్గాలకు వైసీపీ ప్రభుత్వంలో న్యాయం జరగడం లేదని మాజీ మ ంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు విమర్శి ంచారు. రామగిరి టిడిపి కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పరిటాల సునీత పాల్గొనగా, అనంతపురంలోని తన నివాసంలో అంబేద్కర్ వేడుకలను శ్రీరామ్ ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుత ూ.. అంబే ద్కర్ బడుగు బలహీన వర్గాలు, దళిత సంక్షేమం కోసం పోరాడిన యోదుడన్నారు.

# మొన్న మాటిచ్చారు.. నేడు పనులు ప్రారంభించారు

## - తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక ట్యాంకు ఏర్పాటు


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారానికి నాడు ఇచ్చిన మాటను..నేడు భూమి పూజ చేసి పనులు ప్రారంభించి ఇచ్చిన మాటను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిలుపుకున్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని భైరవ నగర్‌లో గత వారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం భైరవ నగర్ సమీపంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద రూ.30 లక్షల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి ట్యాంకు నిర్మాణానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపి తలారి రంగయ్యలు శుక్రవారం భూమి పూజ చేసి పనులు ప్రార ంభించారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని వారు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికారులను దుర్భాషలాడడం బాధాకరం

## - ప్రభుత్వ ఆదేశాల మేరకే ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నాం - కమిషనర్ రమణారెడ్డి


కమిషనర్ రమణారెడ్డి (ఫైల్‌ఫోటో)

అనంతపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
అధికారులను బిజెపి, వ్యాపారస్తులు దుర్భాషలాడడం బాధాకరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించి పర్యవరణ పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రజలకు తెలియజేశారు. నిబంధనల మేరకు 120 మైక్రాన్ కంటే తక్కువ వుండే ప్లాస్టిక్‌ను నిషేధించారని, ఈ విషయంపై నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, ఎన్‌జిఓలు, సీనియర్ సిటిజన్లు, వాలంటీర్లు, మెప్మా సిబ్బంది, పొల్యూషన్ నియంత్రణ మండలి సంయుక్తంగా నగర ప్రజల్లో అవగాహన కల్పించామన్నారు. ఈ ప్లాస్టిక్‌ను నిల్వ వుంచకూడదని, రవాణా చేయకూడదని కూడా వ్యాపార వర్గాలకు తెలియజేశామన్నారు. ఇందులో భాగంగా నిల్వలు వుంచి విక్రయాలు చేసే వ్యాపారస్తులపై పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు, పోలీస్, రెవెన్యూ, కమర్షియల్ ట్యాక్స్ డిపార్టుమెంట్‌లతో కలిసి టాస్క్‌ఫోర్సు కమిటిని ఏర్పాటు చేసి నిల్వలు, విక్రయాలపై దాడులు చేస్తున్నామన్నారు. ఇటీవల సీజ్‌చేసిన షాపుల నిర్వాహకులు రూ.50వేలు అపరాధరుసుం విధించి వసూలు చేయడంతోపాటు నిషేధిత ప్లాస్టిక్‌ను పొల్యూషన్ కంట్రోల్‌బోర్డుకు అప్పజె ప్పామన్నారు. ఈ దాడుల్లో ఎలాంటి పక్షపాతధోరణ, అవినీతికి తావివ్వకుండా నగరపాలకసంస్థ అధికారులు విధులు నిర్వరిస్తున్నారన్నారు. అయితే కొంతమంది మేయర్ ఛాంబర్‌లో కార్యాలయ కార్యదర్శి సంఘం శ్రీనివా సులును, ఆరోగ్య అధికారి డాక్టర్ గంగాధర్‌రె డ్డిని దుర్భాషించడం బాధాకం ్మని, ఉద్యోగులపై వారు చేసిన ఆరోపణలు అర్థరహితమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా కార్మికులు, ఉద్యోగులు సైతం తమ విధులు ముగిం చుకుని ఆందోళనలు చేసి నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు. విధుల్లో ఉద్యో గులకు ఆటంకం కల్గించేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# బట్టలు ఊడదీసి కొడతామంటే సహించం

## -అధికారులకు అండగా ఉంటాం - బిజెపి నేతలను హెచ్చరించిన కొగటం


మీడియాతో మాట్లాడుతున్న కొగటం

అనంతపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త
బట్టలు ఊడదీసి కొడతాం.. దౌర్జన్యం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని తగిన బుద్ధిచెపుతామని అధికారులకు అండగా వుంటామని నగర డిప్యూటి మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి బిజెపి నేతలను హెచ్చరించారు. శుక్రవారం ఆయన నగరపాలక సంస్థ ఆవరణంలో నిరసన వ్యక్తంచేస్తున్న సంఘాల వద్దకు చేరుకుని మద్దతుతెలియజేస్తూ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేదం అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, దానిని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని ఇందులో భాగంగా ఉద్యోగులు, అధికారులు ప్లాస్టిక్‌ను నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తున్నారన్నారు. గత 8 నెలలుగా వివిధ రూపాల్లో ప్లాస్టిక్ నిషేధంపై వ్యాపారులు, వినియోగదారులు, ప్రజల్లో చైతన్యం తీసుకొస్తూ దశలవారీగా నిర్మూలను కృషి చేస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో పెద్దమొత్తంలో ప్లాస్టిక్‌ను సీజ్ చేయ డం పట్ల కొందరు మార్వాడి వర్తకులను వెంటవేసుకుని నగరపాలకసంస్థ కార్యాలయంలోకి వచ్చిన బిజెపి నేతలు అధికారుల పట్ల మాట్లాడిన దుర్భాషలాడడం, బెదిరింపుధోరణిగా వ్యవహరించడం మంచిదికాదని ఆయన హెచ్చరించారు. గతంలో నగరంలోని వ్యాపారవర్గాలతో నగరపాలక సంస్థలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను అధికార యంత్రాంగం తెలియజేసి సహకరించాలని కోరిన విషయం ఆయన గుర్తుచేశారు. పర్యావర ణ పరిరక్షణలో భాగంగా నిరంతరం దాడులు నిర్వహిస్తారని, అపరాధరుసుం విధిస్తారని, వ్యాపారవర్గాలు, వినియోగదారులు ప్లాస్టిక్‌ను వినియోగిం చకుండా అధికారులకు సహకరించి పర్యవరణ పరిరక్షణకు సహకరించాలని ఆయన కోరారు.

# నేడు అనంతలో జివి చలపతి మెమోరీ ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్‌ప్రారంభం

## - హోమియో వైద్యునిగా ఎందరికో మార్గ దర్శకుడు


జివి చలపతి ( ఫైల్‌ఫోటో )


ప్రారంభానికి ముస్తాబైన జివి చలపతి మెమోరియల్ హెల్త్ కేర్ భవనం

అనంతపురం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త బ్యూరో
దివంగత ప్రముఖ హోమియో వైద్యుడు డాక్టర్ జివి.చలపతి పేరు మీదుగా అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజీ వారణంలో శనివారం జివి చలపతి మెమోరియల్ ప్రైమరీ హెల్త్‌కేర్ సెంటర్ ప్రారంభిస్తున్నారు. శనివారం ఉదయం 11:30 గంటలకు జరిగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె రత్నాకర్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఏసిఆర్ దివాకర్‌రెడ్డి, అనంతపురం ఫస్ట్ రోడ్డు శివాలయం మాజీ చైర్మన్ జిజె వేణు తదితరులు పాల్గొననున్నారు. ప్రముఖ హోమియో వైద్యునిగా జివి చలపతి దేశంలోని వివిధ ప్రాంతాల్లో శిక్షణలు ఇచ్చారు. విద్యార్థులకు బోధించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈయన శిష్యులు ఉన్నారు. హోమియో వైద్యంలో వివిధ ప్రాంతాల్లో డా.చలపతి మార్గదర్శకత్వంలో ఉచిత సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో హోమియో పతి డాక్టర్‌గా జివి.చలపతి పేరు వినని వారు ఉండరు. ఎన్నో ఏళ్ల అనంతపురం నగరంలో తన ఇంటిలోనే విస్తృత సేవలు అందించి ఎందరి మన్ననలు పొందారు. 1927లో జివి చలపతి అనంతపురంలో పుట్టారు. అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. హోమియో వైద్యంలో చదువు పూర్తి చేసిన తర్వాత అనంతపురంలోని తన ఇంటిలో లక్షలాది మందికి హోమియో లో ఉచిత సేవలు అందించి ప్రజల హృ దయాల్లో నిలిచి పోయారు. 1989లో ఎస్కే యూనివర్సిటీ వారు డాక్టరేట్ పట్టా ను జివి చలపతికి బహూకరించారు. 2005లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజీవ్ ప్రతిభా పురస్కార్ అవార్డును అందజేశారు. అనంతపురం నగరంలో జివి.చలపతి హోమియోలో చేసిన సేవలకు గుర్తింపుగా 2004లో అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ వారు ఒక రోడ్డుకు జివి చలపతి మార్గం అని నామకరణం చేశారు. ఈ నేపథ్యంలో ప్రముఖ వైద్యులుజివి చలపతి మార్గదర్శకత్వంలో శిష్యులే కాకుండా జివి చలపతి కుటుంబ సభ్యులు హోమియో వైద ంలో ఉచిత సేవలు అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు.

# నిషేధిత పీఎఫ్ఐ ఖైదీ నుంచి హత్యకు కుట్ర

## - రాష్ట్ర హోం మంత్రికి ఫిర్యాదు....- మాజీ మంత్రి కె.ఎస్.ఈశ్వరప్ప


మాట్లాడుతున్న బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కె.ఎస్.ఈశ్వరప్ప

బళ్లారి, ఏప్రిల్14, ప్రభాతవార్త ; బెళగావి జిల్లా హిండలగ జైలులో ఖైదీగా ఉన్న నిషేధిత పీఎఫ్ఐకి చెందిన సయ్యద్‌షాహిద్‌షేక్ నుంచి తన హత్యకు స్కెచ్ వేసినట్లు, దీనిపై రాష్ట్ర హోం మంత్రి అరగజ్ఞానేంద్రకు ఫిర్యాదు చేసినట్లు మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకుడు కె.ఎస్. ఈశ్వరప్ప తెలిపారు. బళ్లారిలో ప్రయివేట్ హోటల్‌లో శుక్రవారం నాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన తమ కులదేవత పూజకోసం తాను బళ్లారి వచ్చినట్లు, అయితే ఇదేరోజు తనకు ఆందోళనకర సమాచారం వచ్చిందని, బెళగావి జిల్లా హిండలగ జైలులో పీఎఫ్ఐకి చెందిన షాహిద్‌షేక్ తన హత్యకు స్కెచ్ వేశాడన్న సమాచారం వచ్చిందని, అతడు నాగ్‌పూర్‌కు చెందిన వాడిగా తెలిసిందన్నారు. ఇంతకముందు కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కూడా హత్యా బెదిరింపులకు పాల్పడినట్లు, ఇప్పుడు హత్య చేసే స్కెచ్‌ను రూపొందించిన విషయమై పోలీసుల నుంచి సమాచారం లభించిందన్నారు. గతంలో సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాను హిందూయిజం గురించి చేసిన ప్రసంగానికి బదులుగా ఈ హత్య బెదిరింపు వచ్చిందని పేర్కొన్నారు. కర్ణాటకలో ఎన్నికల ఇన్‌చార్జిగా ఉన్న ధర్మేంద్రప్రదాన్ తనకు ఫోన్‌లో మాట్లాడుతూ జగదీశ్‌షెట్టర్‌తో కలిసి మీరు ఈసారి కర్ణాటక విధానసభ ఎన్నికల్లో పోటీ చేయడం వద్దు అని తెలిపారు. తాను బీజేపీ పార్టీలో తత్వ సిద్ధాంతాలకు కట్టుబడిన శిస్తు సిపాయిగా ఉన్నట్లు పార్టీ హైకమాండ్ నాయకుల సూచనల మేరకు పార్టీలో పని చేస్తానని, ఈసారి ఎన్నికల్లో పోటీ చేయనని స్వతహా తాను జాతీయ బీజేపీ అధ్యక్షుడు కె.పి. నడ్డాకు లేఖ రాసినట్లు చెప్పారు. తన కుమారుడికి టికెట్ ఇచ్చేది లేదనేది పార్టీకి వదిలేసిన అంశమని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు స్పందించారు. ఆయనూరు మంజునాథ్ గురించి తానేమి అభిప్రాయం వ్యక్తం చేసేది లేదని తెలిపిన ఆయన, బీజేపీ ప్రభుత్వంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రిగా ఉన్నట్లు ఆ సమయంలో పార్టీ ఆదేశం మేరకు మంత్రి స్థానానికి రాజీనామా చేసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నట్లు పేర్కొన్నారు. పార్టీ తనకు తగిన గౌరవం ఇస్తున్నదని, పార్టీ సూచన మేరకు తాను ఎన్నికల్లో నడుచుకుంటానని చెప్పా రు. రాష్ట్రంలో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేపడతానని తెలిపిన ఆయన, నిష్టావంతులైన అభ్యర్థులకు టికెట్ ఇవ్వాలన్నదే తన అభిప్రాయమని, టికెట్ లభించని వారు అసంతృప్తికి గురైతే వారిని ఒప్పించే ప్రయత్నం చేయాలి. లేనిపక్షంలో వంచితులైన వారు ఇతర పార్టీల్లోకి చేరడం సాధ్యమేనని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ సందర్భంలో స్థానిక బీజేపీ నాయకులు కె.ఎ.రామలింగప్ప, మాజీ మేయర్ కె.శశికళ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి - ఎమ్మెల్యే కేతిరెడ్డి



కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఏ ప్రిల్ 14 ప్రభాతవార్త
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్టీసి బస్టాండ్ సర్కిల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ దళిత వర్గాలకే కాకుండా ఇతర వర్గాల వారి కోసం కూడా ఎంతో కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం ఆయన సేవలను కొనియా డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నా యకులు, కార్య కర్తలు, ఎంఆర్‌పిఎస్ నాయ కులు పాల్గొన్నారు.